# విజ్ఞానశాస్త్ర ఉద్దేశాలు, బోధనా లక్ష్యాలు-స్పష్టీకరణలు, విలువలు

1. విశాలమైన, దీర్ఘకాలిక అంతిమప్రయోజనాన్ని తెలియజేసేవి?

జ. గమ్యాలు

2. వీటిని సాధించడానికి నిర్ణీత దీర్ఘకాల వ్యవధితోపాటు విద్యా దిశలను సూచించేవి?

జ. ఉద్దేశాలు

3. విద్యావిషయక కార్యక్రమాలకు ప్రారంభ బిందువులుగా వేటిని చెప్పవచ్చు?

జ. లక్ష్యాలు

4. ఎనిమిది రకాల అభ్యసనాలను గురించి వివరించిన వారు?

జ. గేగ్నె

5. ఏ సమావేశంలో విద్యా లక్ష్యాలను మూడు రకాలుగా వర్గీకరించారు?

జ. 1948లో అమెరికన్ సైకలాజికల్ అసోషియేషన్ సమావేశంలో

6. జ్ఞానాత్మకరంగం గురించి తెలిపిన వారు?

జ. బెంజిమిన్ బ్లూమ్

7. భావావేశం గురించి కృషిచేసినవారు?

జ. డేవిడ్ ఆర్ క్రాత్‌హోల్

8. మానసిక చలనాత్మక రంగం గురించి వివరించినవారు?

జ. ఎలిజబెత్ సింప్సన్, ఆర్.హెచ్. దవే, హీరో

9. విద్య పరమావధి, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక రంగాలను అభివృద్ధి చేయడమేనని అన్నది?

జ. గాంధీజీ

10. జ్ఞానాత్మక రంగానికి సంబంధించినవి?

జ. జ్ఞానం, అవగాహన, వినియోగం; సంశ్లేషణ, విశ్లేషణ, మూల్యాంకనం

11. గ్రహించడం,ప్రతిస్పందించడం,విలువ కట్టడం, వ్యవస్థాపనం, శీలస్థాపనం ఏరంగానికి చెందినవి?

జ. భావావేశ రంగం

12. ఆర్‌హెచ్‌దవే సూచించిన వర్గీకరణలోని అంశాలు ?

జ. అనుకరణ, హస్తలాఘవం, సునిశితత్వం, ఉచ్ఛారణ, స్వాభావీకరణ

13. ఏ క్షేత్రంలో లక్ష్యాలు విద్యార్థి ఒక కృషి చేయగలడం లేదా అనే అంశానికి సంబంధించి ఉంటాయి?

జ. జ్ఞానాత్మక రంగం

14. జ్ఞానాత్మక రంగంలో తక్కువ/ ప్రథమ స్థాయి లక్ష్యం?

జ. జ్ఞానం

15. జ్ఞానరంగానికి సంబంధించింది?

జ. జ్ఞప్తికి తెచ్చుకోవడం, గుర్తించడం

16. ప్రజ్ఞకు సంబంధించని ఏకైక లక్ష్యం?

జ. జ్ఞానం

17. సమాచారాన్ని వినియోగించుకుని సమస్యకు సొంత పరిష్కారాన్ని విద్యార్థి దేనిలో చేయగలడు?

జ. వినియోగం

18. విద్యార్థి ఆర్జించిన జ్ఞానాన్ని సొంత మాటల చేతగాని, పోలికలు, భేదాలు, వివరించడం జరిగితే ఆ లక్ష్యం?

జ. అవగాహన

19. విద్యార్థి $Na_2CO_3$ ఫార్ములాలోని మూలకాలను, వాటి పరమాణు భారాలు, అణుభారాలు తెల్పితే అది ఏ లక్ష్యం?

జ. విశ్లేషణ

20. విద్యార్థి గాలికి గల పీడనాన్ని అర్థం చేసుకొని గాలిమరను తయారుచేస్తే అది ఏలక్ష్యం?

జ. సంశ్లేషణ

21. ఉన్న దత్తాంశాలతో నూతన ప్రక్రియలను కనుగొనడం కొత్త బాష్యాలు చెప్పడం అనేది?

జ. సంశ్లేషణ

22. మానవ స్థాయికి, హృదయానికి సంబంధించిన రంగం ?

జ. భావావేశరంగం

23. భావావేశ రంగంలోని లక్ష్యాలు

జ. 5

24. అంతరదృష్టి అనే అంశంపై ఆధారపడి ఓ ఆదిపత్య శ్రేణిలో అమర్చడం ఏ రంగానికి చెందింది?

జ. భావావేశ రంగం

25. గ్రహించడం అనే లక్ష్యంలోని సోపానాలు?

జ. విషయాన్ని తెలుసుకోవడం, నిబంధన అవధానం, గ్రహించడానికి యిష్టపడడం

26. విద్యార్థుల్లో ఆసక్తులు ఏర్పడే దశ?

జ. ప్రతిస్పందించడం

27. జ్ఞాన రంగంలోని సంశ్లేషణ, విశ్లేషణలకు సరిపడే మానసిక స్థాయి ఉన్న లక్ష్యం?

జ. వ్యవస్థాపనం

28. భావావేశ రంగంలో అత్యున్నత స్థాయి లక్ష్యం?

జ. శీలస్థాపనం

29. నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఏ రంగంలో జరుగుతుంది?

జ. మానసిక చలనాత్మక రంగం

30. మానసిక చలనాత్మక రంగంలోని దశలు?

జ. 5

31. సంక్లిష్ట ప్రక్రియలో ఇమిడిఉన్న అనేక పరికర్మలను నిష్పాదనం చేసి అన్నింటికీ తగిన సాధన చేయగల సామర్థ్యం?

జ. సునిశితత్వం

32. బోధన తర్వాత విద్యార్థి ప్రవర్తనలో కలిగే మార్పు?

జ. బోధనా లక్ష్యం

33. అంత్య అభ్యసనా మార్పులను సూచించేవి?

జ. స్పష్టీకరణలు

34. ఓ విషయాన్ని బోధించడం వల్ల విద్యార్థి ప్రవర్తనలో మార్పు తెలియజేస్తే అవి?

జ. స్పష్టీకరణలు

SAKSHI

35. విద్యార్థి ఒకే బిందువు వద్ద నీటి పీడనాన్ని వివరిస్తాడు అనే దానిలో విషయభాగం?

జ. ఒకే బిందువు వద్ద నీటి పీడనం

36. లక్ష్యాలను ఏర్పరచడానికి ప్రధాన అంశాలు ?

జ. 1) అభ్యాసకుడి అవసరాలు 2) సమాజ అవసరాలు 3) విషయ పరిజ్ఞాన స్వభావం 4) విద్యా వ్యవస్థ స్వభావం 5) భవిష్యత్ ప్రణాళిక

37. లక్ష్యాల ఎంపికను నిర్ణయించే అంశాలను పేర్కొన్నవారు?

జ. టర్బర్, కల్లెట్

38. విద్యార్థిని సూర్యగ్రహణం అనగానేమి? అని అడిగిన దానికి సమాధానం విద్యార్థి చెప్పిన ఏ స్పష్టీకరణ సాధించినట్టు?

జ. జ్ఞప్తికి తెచ్చుకోవడం

39. విద్యార్థి సజీవులకు ఉదాహరణ లిస్తారు. అనే స్పష్టీకరణం ఏ లక్ష్యానికి చెందుతుంది?

జ. అవగాహన

40. నీటి ఊర్ధ్వ పీడనం నీటిలోని వస్తువులను కిందికి నెడుతుంది. అనే వాక్యంలోని దోషాన్ని విద్యార్థి సవరిస్తే అది ఏ లక్ష్యం?

జ. అవగాహన

41. విద్యార్థి ప్రయోగశాలలో ఆక్సిజన్ తయారు చేయడానికి కావాల్సిన పరికరాలను, రసాయనాలను ఎన్నుకొంటే సాధించిన లక్ష్యం?

జ. అవగాహన

42. విద్యార్థి భౌతికరాసులకు సరైన ప్రమాణాలు తెలిపితే వారు దేనిని కలిగి ఉన్నట్లు?

జ. అవగాహన

43. విద్యార్థి స్థితిశక్తికి, గతిశక్తికి మధ్యగల భేదాలను తెలుపుతారు. ఇది ఏ లక్ష్యం?

జ. అవగాహన

44. విద్యావిషయక లక్ష్యాలను ఎన్ని రకాలుగా విభజించారు?

జ. 3

45. స్వాభావీకరణం ఏరంగానికి చెందుతుంది?

జ. మానసిక చలనాత్మక రంగం

46. వైఖరులు, ఆసక్తి, అభినందనలు ఏ రంగానికి చెందుతాయి?

జ. భావావేశ రంగం

47. ఏ రంగం లక్ష్యాలను కచ్చితంగా చెప్పడానికి వీలుకాదు?

జ. భావావేశ రంగం

48. ఎక్స్‌ట్రాపోలేషన్ దేనికి సంబంధించింది?

జ. అవగాహన

49. ఓ విషయాన్ని అనేక భాగాలుగా విడగొట్టి అంశాలను వ్యవస్థీకరించటం ఏ లక్ష్యం?

జ. విశ్లేషణ

50. విలువలు, భావనలు, పద్ధతులు, సత్యాలకు సంబంధించిన నిర్ణయాలని చేయగలిగే శక్తిని ఏ లక్ష్యం పెంపొందిస్తుంది?

జ. మూల్యాంకనం

51. మితిమీరిన కంప్యూటర్ల వినియోగం ఎంతవరకు సమర్థనీయమో విద్యార్థి నిర్ణయించడం ఏ లక్ష్యాన్ని సూచిస్తుంది?

జ. మూల్యాంకనం

52. జ్ఞానాత్మక రంగంలోని 4వ దశ ?

జ. విశ్లేషణ

53. Taxonamy of Educational Objective గ్రంథం ఎవరు రచించారు?

జ. బెంజిమన్ బ్లూమ్

54. విద్యార్థి కుంభాకార దర్పణం, పుటాకార దర్పణాలను గుర్తించి సాధించే స్పష్టీకరణ?

జ. గుర్తించడం

55. విద్యార్థి దంతాల పాఠం విన్న తర్వాత చల్లని నీరు తాగటం వల్ల పంటిపై ఎనామిల్ పాడవుతుందనే విషయాన్ని తెలుసుకుని చల్లని నీరు తాగడం మానేశారు. ఇది సూచించే లక్ష్యం?

జ. వినియోగం/ అన్వయం

56. విద్యార్థి లిట్మస్ పరీక్షలు జరిపినప్పుడు ఆమ్లాలు నీటి లిట్మస్‌ను ఎరుపుగా మారుస్తుందని తెలిపితే సాధించిన లక్ష్యం?

జ. వినియోగం

57. దత్తాంశాల ఆధారంగా నిర్ణయాలు చేయడం?

జ. వినియోగం

58. తప్పు ఒప్పులను గుర్తించడం, సంబంధాలను తెల్పడం, ఉదహరించడం, విశ్లేషించడం వంటి స్పష్టీకరణలతో అవగాహనికి చెందనిది?

జ. విశ్లేషించడం

59. తర్జుమా చేయడం, కార్యకరణ సంబంధాన్ని వివరించడం, వివరించడం, గుర్తించడంలాంటి స్పష్టీకరణల్లో జ్ఞానం అనే లక్ష్యానికి చెందింది?

జ. గుర్తించడం

60. ఉద్దేశాలు, లక్ష్యాలు, అభ్యసనానుభవాలు, మూల్యాంకనంలో వేరుగా ఉన్నది?

జ. ఉద్దేశాలు

61. విద్యార్థి జీవులను సజీవులు, నిర్జీవులుగా వర్గీకరించారు ఇది ఏ లక్ష్యాన్ని సూచిస్తుంది?

జ. అవగాహన

62. విద్యార్థి ఘనపదార్థాల వ్యాకోచం చూపడానికి సరైన ప్రయోగాలను సూచిస్తారు. ఇది ఏ లక్ష్యం?

జ. వినియోగం

63. విద్యార్థి తగిన కారణాలు లేకుండా ఏ విషయాల్లోను కచ్చితమైన అభిప్రాయాలను ఏర్పరచకపోవడం ఏ స్పష్టీకరణ?

జ. వైఖరి

64. విద్యార్థి నిజాయితీను పెంపొందించుకోవడం ఏస్పష్టీకరణ?

జ. శాస్త్రీయ వైఖరి

65. విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటాడు?

జ. అభిరుచి

66. సెల్‌ఫోన్‌ను కనుగొన్న శాస్త్రవేత్తను గురించి తెలుసుకొని తన మాటల్లో అభినందించారు. ఇది ఏ లక్ష్యాన్ని తెలుపుతుంది?

జ. భావావేశరంగం

67. ప్రకృతిలోని ప్రతి వస్తువు విజ్ఞానమయమే అని ప్రకృతిని అభినందించడం ఏ లక్ష్యం?

జ. భావావేశ రంగం

68. చిత్రాలు, పటాలు గీయడంలోను భాగాలను గుర్తించడంలో విద్యార్థి చూపే నైపుణ్యం?

జ. చిత్రలేఖనా నైపుణ్యం

69. మొత్తం పటంలో ఏ భాగం ఎంతెంత నిష్పత్తిలో ఉండాలో అంతే గీస్తే ఆ విద్యార్థి సాధించిన స్పష్టీకరణ ?

జ. పటాల్లోని భాగాలు సాపేక్షతతో గీయడం

70. పటాలను విద్యార్థి కచ్చితంగా గీయడం, శుభ్రంగా గీయడం, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయడం అనే స్పష్టీకరణల లక్ష్యం?

జ. చిత్ర లేఖనా నైపుణ్యం

71. బోర్నవిటా డబ్బాతో త్రిపాది స్టాండ్ తయారు చేయడం అనే స్పష్టీకరణం?

జ. ప్రత్యామ్నాయ పరికరాల తయారీ

72. విద్యార్థి పరికరాలను చక్కగా వాడడంలో అనుకున్న ఫలితాన్ని సాధిస్తే అది ఏ లక్ష్యాన్ని సూచిస్తుంది?

జ. హస్త నైపుణ్యం

73. విద్యార్థి సాధనాలను కచ్చితంగా పఠిస్తాడు. ఇది సూచించే లక్ష్యం?

జ. పరిశీలనా నైపుణ్యాలు

74. విద్యార్థి ప్రయోగ పరికరాల అమరికలోను, పద్ధతుల్లోను దోషాలను కనుగొంటాడు?

జ. పరిశీలనా నైపుణ్యం

75. విద్యార్థి ప్రయోగాన్ని వివరించేటప్పుడు సరళమైన, అందరికి అర్థమయ్యే భాషని ఉపయోగిస్తే విద్యార్థిలో అభివృద్ధి చెందిన లక్ష్యం?

జ. అభివ్యంజన నైపుణ్యం

76. విద్యార్థి ప్రవర్తనని తెలిపేది?

జ. స్పష్టీకరణలు

77. అవగాహన, అన్వయం, విశ్లేషణ, వ్యవస్థాపనం వంటి లక్ష్యాల్లో భావావేశ రంగానికి చెందింది?

జ. వ్యవస్థాపనం

78. మానసిక చలనాత్మక రంగంలోని రెండో లక్ష్యం ?

జ. హస్తలాఘవం

79. పాఠశాల్లోని ప్రతిదశలోను కొన్ని సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపింది?

జ. 1986 జాతీయ దినోత్సవం

80. విద్యాప్రణాళికలో సూచించిన అభ్యసన సముపార్జలను అధ్యయనం చేసి ప్రాథమిక దశలో విద్యార్థులందరూ పొందదగిన సామర్థ్యాలను నిర్ణయించడానికి ఎవరి అధ్యక్షతను కమిటీ వేశారు?

జ. ఆర్ హెచ్ దవే కమిటీ

81. ఆర్‌హెచ్ దవే కమిటీని నియమించింది?

జ. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

## విజ్ఞాన శాస్త్ర విలువలు

82. విజ్ఞాన శాస్త్ర పఠనం ద్వారా విదార్థులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్య విద్య, కాలుష్య నివారణకు సంబంధించిన జ్ఞానాన్ని సంపాదించిన విద్యార్థిలో ఏ విలువ పెంపొందుతుంది?

జ. సాంఘిక విలువ

83. ప్రకృతి ప్రళయాల సమయంలో ఓ వ్యక్తి ఇతరులకు సహాయం చేసినప్పుడు ఆ వ్యక్తిలో పెపొందించిన విలువ ?

జ. సాంఘిక విలువ

84. విజ్ఞాన శాస్త్రంలో ప్రయోగం చేయడం వల్ల ఓ విద్యార్థిలో నిశితమైన పరిశీలన, సమగ్ర విశ్లేషణ ఓర్పు, సరైన నిర్ణయాలు తీసుకోవడం, కచ్చితమైన నివేదికలివ్వగలగడం మొదలైనవి అభివృద్ధి చెందితే ఆ విద్యార్థిలో పెంపొందిన విలువ?

జ. క్రమశిక్షణ



SAKSHI

85. విద్యార్థులు తమ నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యల్ని పరిష్కరించుకోవడం వల్ల అలవడే విలువ?

జ. క్రమశిక్షణ విలువ

86. విజ్ఞాన శాస్త్ర అధ్యయనానికి కావాల్సిన పరికరాలను సమకూర్చుకుని ప్రయోగాలను సమర్థవంతంగా నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఏ విలువ పెంపొందుతుంది?

జ. సృజనాత్మకత విలువ

87. ప్రయోగశాలలో విద్యార్థులు ప్రయోగాలు చేస్తూ వాటి ఫలితాలను పరిశీలిస్తూ కారణాలను వివరించడం ద్వారా విద్యార్థుల్లో కలిగే విలువలు?

జ. వివరణాత్మక విలువ

88. విద్యార్థులు తమ ప్రయోగ ఫలితాలను పట్టికల ద్వారా, రేఖా పటాల ద్వారా వ్యాఖ్యానిస్తే వారిలో ఏ విలువను గమనించవచ్చు?

జ. వివరణాత్మక విలువ

89. ఏ విలువల వల్ల విద్యార్థుల్లో సత్యాన్ని పలకడం, ఇతరుల పట్ల సహనం కలిగివ ఉండడం, త్రికరణ శుద్ధితో ఓర్పుతో వ్యవహరించడం వంటి సద్గుణాలు పెంపొందుతాయి?

జ. నైతిక విలువ

90. నీతి లేని మనిషి చుక్కాని లేని నావ వంటివాడు అనే సామెతలో ఇమిడి ఉన్న విలువ?

జ. నైతిక విలువ

91. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రంలో కాలుష్యం అనే పాఠ్యాంశాన్ని విన్న తర్వాత ప్లాస్టిక్ పర్యావరణానికి హాని అని తెలుసుకుని కాగితం సంచులు, గుడ్డ సంచులు వాడటం వల్ల ఆ విద్యార్థుల్లో పెరిగిన విలువ?

జ. సాంస్కృతిక విలువ

92. ఓ దేశ సంస్కృతి, నాగరికతలను ముందు తరాలవారికి అందించడానికి విజ్ఞాన శాస్త్రం ఏ విలువను పెంపొందిస్తుంది?

జ. సాంస్కృతిక విలువ

93. విజ్ఞాన శాస్త్ర బోధన ద్వారా విద్యార్థుల్లో మనుషులకు, ప్రకృతికి ఉన్న సంబంధాలను వివరిస్తూ రసానుభూతి కలిగించడం వల్ల వారిలో ఏ విలువను పెపొందించవచ్చు?

జ. సౌందర్యత్మక విలువ

94. శాస్త్రంలోని అన్ని రంగాల్లో ప్రతిబింబించే లక్షణం ?

జ. సౌందర్యాత్మక లక్షణం

95. విద్యార్థులు శక్తి స్వరూపాలను గుర్తించి శక్తి నిత్యత్వ సూత్రాన్ని ప్రయోగం ద్వారా తెలుసుకుంటే వారిలో పెంపొందిన విలువ ?

జ. సౌందర్యాత్మక విలువ

96. ''సముపార్జించిన జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం అనే భావాన్ని అభివృద్ధి పరుస్తుంది''. వాక్యం ఏ విలువను సూచిస్తుంది?

జ. భౌద్ధిక విలువ

97. విజ్ఞాన శాస్త్రంలో బోధన ద్వారా ఆహార, వైద్య, ఆరోగ్య జీవన విధానాల్లో పెను మార్పులు రావడానికి గల కారణాలు వివరించిన విద్యార్థుల్లో ఏ విలువలు పెంపొందినట్లు?

జ. బౌద్ధిక విలువలు

98. ఏ శాస్త్ర బోధనకైనా ప్రాథమిక గమ్యం విద్యార్థులకు బౌద్ధిక విలువలను పెంచడమే అని చెప్పింది?

జ. అమెరికన్ అసోసియేషన్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ సైన్స్

99. విద్యార్థులు తమ తీరిక సమయానికి సద్వినియోగానికి ఉపయోగపడే విలువ?

జ. విరామ సమయ వ్యాపకం విలువ

100.విద్యార్థులు ప్రతి వస్తువులోను క్రమాన్ని, సౌష్టవాన్ని, మృదుత్వాన్ని, రమణీయతను గమనించి ఆనందిస్తే వారిలో అభివృద్ధి చెందిన విలువ ?

జ. సౌందర్యాత్మక విలువ

101. సత్యాన్వేషణలో నిజాయితీగా, నిర్భయంగా, నిస్వార్థంగా ఓర్పుగా ఉండటం అనేవి అభివృద్ధి చెందితే అవి ఏ విలువలని సూచిస్తాయి?

జ. నైతిక విలువలు

102. ప్రకృతిలో సమన్వయంగా జీవించడం, సమతుల్యత దెబ్బతినకుండా ప్రకృతి వనరులను ఉపయోగించుకుని సమర్థవంతమైన జీవనం సాగించడం ఏ విలువను తెలియజేస్తుంది?

జ. సాంస్కృతిక విలువ

103. స్వతంత్రంగా ఆలోచించడం వల్ల ఏ విలువ అభివృద్ధి చెందుతుంది?

జ. సృజనాత్మక విలువ

104. బడితోట పెంపకం, ప్రత్యామ్నాయ వనరుల తయారీ లాంటివి ఏ విలువను పెపొందింస్తాయి?

జ. విరామసమయ సద్వినియోగం విలువ

SAKSHI